మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

గద్వాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి..

మంత్రి సీతను కోరిన గద్వాల జడ్పిచైర్మన్ సరిత

గద్వాలకు నిధులు ఇవ్వాలని మంత్రి సీతకు అడుగుతున్న జడ్పిచైర్మన్ సరిత

గద్వాల ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త: డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతని జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పిచైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి, గద్వాలలో రోడ్డుల మరమ్మత్తుకు కొత్తరోడ్డుల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలోని గ్రామపంచాయితీలలో గల నూతన సీసీ రోడ్లు, డ్రెయినేజీ, ఆర్‌అండ్‌బి రోడ్లు పంచాయితీ భవనాలు లేని గ్రామ పంచాయితీలకు నూతన భవనాల నిర్మాణం పలు అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని మంత్రి సీతను జెడ్పిచైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కోరారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా శానిటేషన్ లను పంచాయితీలకు అందించేందుకు గాను కృషి చేయాలని వినతిపత్రంలో సీతకు సరిత తెలిపారు.

సైబర్ నేరగాళ్ల వలలో బ్యాంక్ మేనేజర్..

- రూ.1లక్ష 56వేలు చెల్లించిన ఆగని వేధింపులు...
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ మేనేజర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 11 ప్రభాతవార్త: సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించి, మోసపోకుండా చూడాల్సిన ఓ బ్యాంక్ మేనేజరే సైబర్ నేరగాళ్ల చేతిలో బలయ్యాడు. తన ఫోన్‌కు వచ్చిన సందేశాన్ని ఓపెన్ చేసిన మేనేజర్‌కు సైబర్ నేరగాళ్లు న్యూడ్ ఫోటోస్ షేర్ చేస్తామంటూ బెదిరింపులకు గురి చేయడంతో బ్యాంక్ మేనేజర్ రూ.1.56లక్షలను వారి ఖాతాలో జమ చేశారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు బ్యాంక్‌లో పనిచేస్తున్న మేనేజర్ ఫోన్‌కి వారం రోజుల క్రితం సందేశం రూపంలో ఒక లింక్ వచ్చింది. వెంటనే ఆ లింక్ ఓపెన్ చేయడంతో ఫోన్ హాక్ చేశారు. సైబర్ నేరగాళ్లు బ్యాంక్ మేనేజర్ వాట్సాప్ డీపీని న్యూడ్ ఫోటోగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ చేశారు. మొదట్లో వాళ్లు అడిగినట్లు డబ్బులు ఇచ్చారు. వాళ్ల వికృత చేష్టలకు భయపడి ఒక లక్ష యాభై ఆరు వేల రూ॥లు ఇచ్చిన తదుపరి బ్యాంక్ మేనేర్ కాంటాక్ట్ జాబితాలో ఉన్న 300 మందికి న్యూడ్ ఫోటోలను పంపి మరిన్ని డబ్బులు కావాలని వేధించారు. దీంతో బ్యాంక్ మేనేజర్ మోసపోయానని గ్రహించి బ్యాంక్ మేనేజర్ చేసేదేమి లేక తీవ్ర ఆవేదనతో నాగర్‌కర్నూల్ సైబర్ క్రైమ్ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేశారు.

పాఠశాల పునఃప్రారంభం.. ఘనంగా నిర్వహించాలి..

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త : పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి పాఠశాలలు వేసవి సెలవు అనంతరం ఈ విద్యా సంవత్సరంలో బుధవారం నుండి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రేపటి పాఠశాలల పునఃప్రారంభం ఒక పండుగ వాతావరణాన్ని కల్పించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలల అలంకరణతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలకు వెలుచున్న సందర్భంగా పిల్లలకు ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ , జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

ఎడ్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అల్లీపూర్ విద్యార్థి..

ఎడ్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన నవీన్‌కుమార్

బిజినేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన తెలంగాణ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టులో అల్లిపూర్ గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఎడ్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం పట్ల మండల వాసులు, గ్రామస్తులు నవీన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మలిశెట్టి వెంకటస్వామి విజయమ్మ కుమారుడైన నవీన్‌కుమార్ మండల కేంద్రంలోని సరస్వతీ విద్యానికేతన్‌లో ఒకటి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసించాడు. కొత్తకోటలోని శ్రీ జయలక్ష్మి జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి హైదరాబాద్‌లోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఈసి పూర్తి చేశాడు. పోటీ పరీక్షలకు చదువుతున్న సందర్భంలో ర్యాంకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రూప్ వన్ అధికారిగా తన లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగుతున్నానని ఖచ్చితంగా తన లక్ష్యాన్ని చేరుకునేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని చెప్పారు. ర్యాంక్ సాధించడం పట్ల అల్లిపూర్ గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఎన్నికల సామగ్రికి పటిష్ట భద్రత..

పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

ఎన్నికల మిషన్‌లను భద్ర పరుస్తున్న అదనపు జేసి అపూర్వ చౌహాన్ , ఎమ్మార్వో వెంకటేశ్వర్లు

గద్వాల ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల్, అలంపూర్ సెగ్మెంట్లకు సంబంధించిన సి కేటగిరి ఫస్ట్ లెవెల్ చెకింగ్ కాని సి.యు.లు బి.యు.లు వివి ప్యాట్లను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో భాగంగా ఈసిఐఎల్, ఈఎస్ఎండి హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అపూర్వ చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, సి-సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీకే రూ.20వేలు

- పుస్తకాలు, యూనిఫాం పేరుతో రూ.5-7వేలు..
- స్కూల్ బస్సుకు మరో రూ.10-20వేలు..
- సామాన్యుడి నడ్డి విరుస్తున్న యాజమాన్యాలు
- విద్యను వ్యాపారం చేస్తున్న నిర్వాహకులు
- పట్టించుకోని జిల్లా విద్యాశాఖాధికారులు

(ప్రైవేట్ బడి.. ఇదేం దోపిడీ)

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 11, ప్రభాతవార్త : అందమైన బ్రోచర్లు, అత్యాధునిక వసతులు, ఉన్నతమైన ర్యాంకులు అంటూ సామాన్యుల నడ్డి విరుస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేస్తున్నాయి. ఒకరిని మించి మరొకరు పెద్ద పెద్ద ప్లెక్సీలు ఏర్పాటు కొత్త కొత్త పేర్లతో పాఠశాలలను ప్రారంభిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షించి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు. పిల్లవాడికి కనీసం పలక, బలపం పట్టడానికి కూడా సరిగా రాని వారిని ప్రి స్కూల్ అని, ఎల్‌కేజీ, యూకేజీ అని అడ్మిషన్ తీసుకొని తరగతికో రేటు కట్టి తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నా అధికారం యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తున్నది. ఉమ్మడి జిల్లాలోని చాలా వరకు ప్రైవేట్ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు లేకున్నా..ఫీజులు మాత్రం బరాబర్ కట్టించుకొంటున్నారు. ఇదేమని అడిగినా మీ ఇష్టం ఉంటే ఉంచండి లేదంటే వేరే స్కూల్ చూసుకోండి అంటూ బాహాటంగానే చెబుతున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నా తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం.

పుస్తకాలు, దుస్తులు పాఠశాలలోనే కొనాల్సిందే..

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మరో కొత్త కండీషన్ కూడా పెడుతున్నాయి. తమ పాఠశాలలో చదివే విద్యార్థులు తమ వద్దే బుక్స్, టై బెల్ట్. రెండు రకాల దుస్తులు కొనుగోలు చేయాలని నిబంధన పెడుతున్నాయి. అదీ వాళ్లు నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయాలని చెబుతున్నారు. బయట కొనే దుస్తులు, పుస్తకాలు తాము అనుమతి ఇవ్వమని చెప్పడంతో ఇక గత్యంతరం లేక మేనేజ్‌మెంట్ చెప్పిన ధరలకే కొనుగోలు చేస్తున్నాయి. వాస్తవానికి పాఠశాలల్లో ఇచ్చే డబ్బులకు బయట మార్కెట్లో అంతకంటే నాణ్యత కలిగినవి అందుబాటులో ధరలో లభిస్తున్నా బయట కొనుగోలు చేయలేని పరిస్థితి. ఇలా పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పేరుతో రూ.5నుంచి 8వేల వరకు ముక్కు పించి వసూలు చేస్తున్నారు. ట్యూషన్ ఫీజుకు తోడు ఇది మరో ఖర్చు. ఇదిలా ఉండగా పిల్లలు పట్టణంలో పాఠశాలలకు అందుబాటులో లేకపోయినా, పట్టణంలో ఉండి పాఠశాల కొంత దూరం ఉన్నా ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పిస్తూ దానికి రూ.10నుంచి 20వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇలా ప్రైవేట్ బడిలో చేర్పించాలనుకున్న తల్లిదండ్రులకు ఫీజులు, ఆ ఖర్చులు చూస్తుంటే గుదిబండలా మారుతున్నాయి.

జూన్ అంటేనే భయం..

సగటు మధ్యతరగతి జీవనం సాగిస్తున్న కుటుంబ పెద్దకు జూన్ అంటేనే అమ్మో ఆందోళన చెందే పరిస్థితి నెలకొన్నది. ఇద్దరు పిల్లలుంటే ఇద్దరిని ప్రైవేట్ పాఠశాలలో చదివించలేని పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం నెలజీతం రూ.25వేల ఉన్నవారు సైతం ఒకరిని ప్రైవేట్ పాఠశాలలో చదివించలేని పరిస్థితి నెలకొంటున్నది. సగటున ఒకరిని ఎల్‌కేజీ, లేదా యూకేజీ, ప్రీ ప్రైమరీ, ప్రైమరీ తరగతుల్లో ప్రైవేట్ బడులకు పంపించాలంటే సగటున రూ.20వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చు వస్తున్నట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా ఫీజుల నియంత్రణ జిల్లా విద్యాశాఖాధికారలు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి బడిగంట..!!

- 48రోజుల చిన్నారుల ఆట విడుపునకు గుడ్‌బై..
- బ్యాగులు,షూలు సిద్ధం చేసుకుంటున్న చిన్నారులు..
- నేటి నుంచి పాఠశాలలకు పరుగులు..

భూత్పూర్,జూన్ 11,ప్రభాతవార్త : తెలంగాణ వ్యాప్తంగా నేటి నుంచి బడిగంటలు మోగనున్నాయి.ఆటలు,ప్రయాణాలతో కాలం వెల్లదీసిన చిన్నారులు నేటి నుంచి బడిబాట పట్టనున్నారు.గడిచిన 48రోజుల ఆటవిడుపులకు విద్యార్థులు గుడ్‌బై చెప్పి బుధవారం బ్యాగులేసుకుని చకచకా బడులకు వెళ్లనున్నారు.జూన్ 12నుంచి పాఠశాలలు పున: పారంభమౌతున్న నేపథ్యంలో గత నెల నుంచే ప్రభుత్వ బడుల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారులు ఆయా స్కూల్స్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో కలిసి పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం త్రావంగా కృషిచేశారు. గత వారం పది రోజుల నుంచి బడిబాట పేరిట విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయా గ్రామాలు,పట్టణాలలో తమ పరిధిలోని పాఠశాలలకు సంబంధించి బడిబయట ఉన్న బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు ర్యాలీలు నిర్వహిస్తూ,ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూ బడి ఈడు పిల్లల్ని బడుల్లో చేర్చుకునేందుకు విశ్వప్రయత్నాలు కొనసాగించి కొంత వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో కొంత వరకు సఫలురయ్యారని చెప్పాలి.భూత్పూర్ మండలంలో మొత్తం 52ప్రభుత్వ పాఠశాలలున్నాయి.వీటిలో తొమ్మిది ఉన్నత పాఠశాలలు,ఐదు ప్రాథమికోన్నత పాఠశాలలు కాగా,మిగిలిన 38ప్రాథమిక పాఠశాలలు.వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు మండల విద్యాధికారితో పాటు ఎమ్మార్పీలు,సీఆర్‌పీలు,మూడు(భూత్పూర్,తాటికొండ,వెల్కిచర్ల)స్కూల్స్ కాంప్లెక్స్‌లున్నాయి.స్కూల్స్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు వారి పరిధిలోని పాఠశాలల విద్యా సమాచారాన్ని ఎంఈఓకు చేరవేస్తారు.ప్రభుత్వ బడులతో పాటు భూత్పూర్ మండలంలో దాదాపుగా పాతిక వరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలున్నాయి.ఇందులో మూడ్నాలుగు టెన్త్ వరకు విద్యాబోధన చేసే ఉన్నత పాఠశాలు కాగా, మిగిలినవి ప్రాథమికోన్నత పాఠశాలలు పనిచేస్తున్నాయి.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు కూడా ఏకరూప దుస్తులు,షూలు,టై బెల్టులు,డైయిరీలు మెయింటేన్ చేస్తుండడం గమనార్హం.ఏదేమైనా వేసవి సెలవుల అనంతరం బుధవారం నుంచి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు పున: ప్రారంభమౌతున్నందున విద్యార్థులు తమ బ్యాగుల బూజులు దులిపి,షూలు శుభ్రంగా తుడుచుకుని ఉదయం తొమ్మిది గంటలకు బడిగంట కొట్టగానే పాఠశాలలకు వెళ్లే ప్రయత్నంలో నిండా మునిగి, బ్యాగులతో సిద్ధమౌతున్నారని చెప్పక తప్పదు.

ప్రజలు మెచ్చే విధంగా.. పారదర్శకమైన ప్రజాపాలన..

- గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి...!
- పంచాయతీ రాజ్, విద్యా శాఖ, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ,
- వ్యవసాయం, ఉద్యాన శాఖ, ఇరిగేషన్ శాఖల పై రివ్యూ మీటింగ్...!
- కలెక్టరేట్ నుండి పెట్రోల్, లూబ్రికెంట్, డ్రైవర్ ఖర్చులు భరిస్తాం...!
- ఖాళీలు ఉన్న పోస్టులను భర్తీ చేయాలి
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కలెక్టరేట్ లో రివ్యూ మీటింగ్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త : వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపనగండ్ల, చిన్నంబావి, పాన్‌గల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలపై మంగళవారం వనపర్తి జిల్లా ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ముందుగా వైద్య ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగునీరు, పరిశుభ్రత, వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని తెలిపారు. పరిశుభ్రమైన తాగు నీటిని అన్ని కుటుంబాలకు సమానంగా అందించే విధంగా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలి గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు ప్రతాలు పంపించి పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించండి అవసరమైన నిధులను అందిస్తాం. కలెక్టరేట్ నుండి పెట్రోల్, లూబ్రికెంట్, డ్రైవర్ ఖర్చులు భరిస్తామని సూచించారు. రేమద్దుల గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ఆధీనంలో తీసుకోని వైద్య సేవలు అందించేందుకు మల్టి లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్‌ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా అధికారులు

విద్యాశాఖ...

జిల్లాలో మొత్తం విద్యార్థులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఎంత మంది, ఉపాధ్యాయులు ఖాళీలు ఎన్ని ఉన్నాయని విద్యా అధికారినీ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి పదవతరగతి వరకు 54,306 మంది విద్యార్థులు - మిగతా4లో..

నులి పురుగు మాత్రలు తప్పనిసరి వేయాలి..

జిల్లాలో 2,45,789 మంది పిల్లల గుర్తింపు.. సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్

వెబెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 11 ప్రభాతవార్త : ఈనెల 20న జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. మంగళవారం వెబెక్స్ సమావేశం ద్వారా జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో జిల్లాలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో 2,45,789 మంది పిల్లలకు ఈ మాత్రలు వేయాల్సి ఉంటుందని ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు సగం మాత్ర వేస్తారని, ఈ వయసు గ్రూప్ ఉన్న అంగన్‌వాడి సెంటర్లు, ప్రైమరీ స్కూల్, హైస్కూల్స్ కాలేజీలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉన్న అన్ని విద్యా సంస్థల్లో ఈ మాత్రలు ఉచితంగా వేస్తారని తెలిపారు. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లల్లో ఉన్న నులిపురుగులు చనిపోతాయని, దీనివల్ల రక్తహీనత పోషకాహార లోపం నివారించబడి పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా చురుకుగా ఉండి విద్యనభ్యసించడం గాని, ఆడుకోవడం పని చేస్తారని ఆయన తెలిపారు. కావున జిల్లాలో ఉన్న అందరి పిల్లలకు ఈ మాత్రలు వేయాల్సిందిగా - మిగతా4లో..

ఆధ్యాత్మిక చింతన ద్వారా మనిషికి ప్రశాంతత..

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

వట్టెం ఆలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

బిజినేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త : ప్రస్తుత సాంకేతిక జీవనంలో మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన మనిషికి ఎంతో అవసరమని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. వట్టెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం గవర్నర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరు భగవత్ - మిగతా3లో..

మంత్రి దామోదర రాజనరసింహతో సరిత తిరుపతయ్య,సంపత్ కుమార్ భేటీ ..

జిల్లాలోని పలు అభివృద్ధి అంశాల పై సుదీర్ఘ చర్చ

మంత్రితో సమావేశమైన సంపత్, సరిత, తిరుపతయ్య

గద్వాల ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా లోని గద్వాల, అలంపూర్ రెండు నియోజకవర్గల్లో పలు అభివృద్ధి అంశాల పై జిల్లా ఇన్చార్జీ మంత్రి దామోదర రాజనర్సింహతో మంగళవారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్లు సుదీర్ఘ చర్చ జరిపాడు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గంలోని రిజర్వాయర్లు, గద్వాల జిల్లా 300 పడకల ఆసుపత్రి, అలంపూర్ 100 పడకల ఆసుపత్రి లో సిబ్బంది, జిల్లా కేంద్రంలో మొడికల్ కాలేజీ, పబ్లిక్ హెల్త్ సెంటర్లు వంటి అనేక అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన జిల్లాను అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని మంత్రి తో చిర్చంచారు. అనేక అభివృద్ధి అంశలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ప్రభుత్వ సహకారంతో మీ జిల్లాకు నిధు లను కేటాయించి వీఅలైనంత త్వరగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని జిల్లా అభివృద్ధికి తోడ్పటును అందిస్తామని మంత్రి దామోదర్ రాజ నరసింహ హామీ ఇచ్చారు.

బడి బాట కార్యక్రమానికి హజరు కానున్న ఎమ్మెల్యే...

కల్వకుర్తి, జూన్ 11 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలో నిర్వహించే బడిబాట కార్యక్రమంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటారని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, పంజుగుల గ్రామంలోని బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా బస్టాండ్ సమీపంలోని ఎస్సీ దుకాణ సముదాయాల పరిశీలన, డబుల్ బెడ్‌రూంల భవన పరిశీలన కార్యక్రమానికి ఎమ్మెల్యే హజరవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జాబ్‌మేళను సద్వినియోగం చేసుకోండి

జిల్లా ఇంటర్మీడియట్ అధికారి యం.హృదయ రాజు

గద్వాల ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాలకో ఎడ్యుకేషన్ ఇంటర్ విద్యార్థులకు హెచ్చి ఎల్, టెక్ బీలో ఈనెల 14 న శుక్రవారం రోజున సాఫ్ట్వేర్ రంగంలో డీపీవో పోస్టు కోరకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులు హృదయ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల జిల్లాలో హెచ్,సి,ఎల్,టెక్ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రామ కోరకు సీఇసీ, హెచ్ఈసి వోకేషనల్, గ్రూపులతో 2024 లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 14 న శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్, గద్వాల నందు మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇంర్మీడియేట్ అధికారి యం. హృదయ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలలో 2024 లో పూర్తి చేసుకున్న హెచ్,ఇ,సి,సిఇసి, ఒకేషనల్ కోర్సులలో 75 % శాతం మార్కులు సాధించిన అర్హులైన అభ్యర్థులు తమపదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ పాస్ ఆన్లైన్ సర్టిఫికెట్ నకలు ఆధార్ కార్డు నకలు, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్, స్థలానికి ఒక సెట్ జిరాక్స్ కాఫీ తోహజరుకావాలన్నారు.

అపూర్వ కలయికతో ఆత్మీయ సమ్మేళనం

కోయిల్‌కొండ, జూన్ 11 ప్రభాతవార్త : నాటి బాల్యమిత్రులు ఒకేచోట చేరిన వేళ ఆప్యాయతతో పలకరింపులు క్షేమ సమాచా రాల గురించి అడిగి తెలుసు కోవడం, చిన్ననాటి బాల్య మిత్రులు కొంతమంది ప్రభు త్వ ఉద్యోగాల్లో చేరడం, మరికొంతమంది ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరడం, మ రి కొంతమంది ప్రైవేట్ ఉద్యోగాల్లో రాణిస్తూ, ఇంకొంత మంది రాజకీయ రంగాలలో దూసుకు పోతూ ఒకే వేదిక దగ్గర కలుసుకున్న 2003,2004 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు మంగళవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పూర్వపు విద్యార్థుల సమావేశం నిర్వహించి ఆత్మీయ సమ్మేళనం గావించారు. తమకు విద్యనం దించిన పూర్వపు ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. బాల్యంలో చదువుకున్న విద్యార్థులంతా ఒకేవేదిక దగ్గర కలుసుకోవడంతో గత స్మృతులను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు రామ్మోహన్, బలరాం సాయికుమార్, కృష్ణయ్య, లలిత, వాణి తదితర ఉపాధ్యాయులు ఉన్నారు. పూర్వపు విద్యార్థులు వై. పవన్‌కుమార్‌గౌడ్, బి. యాదయ్య, వై. భాస్కర్‌గౌడ్, బి. రవికుమార్, పి. రాజశేఖర్, యూనస్ అలీ, వీరన్న, రాఘవేందర్, రామాంజనేయులు, పి. రంగస్వామి, డి. తిరుపతయ్యగౌడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

డిప్యూటి డిఎంహెచ్ఓ డా. తారాసింగ్

ఉప్పునుంతల, జూన్ 11 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డా. తారాసింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు. మలేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఆసుపత్రి సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆయన సూచించారు. సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ ప్రోగ్రామ్‌లకు సంబంధించిన డాటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ అధికారి డా. తారాసింగ్‌తో పాటు డా.రమాకాంత్, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, స్టాఫ్‌నర్సు వెంకటమ్మ, ఉపతి, నజీర్ ఉన్నారు.

ఈ నెల 14న డీపీవో పోస్టు కొరకు ఉద్యోగ మేళా

జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

గద్వాల ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త : యం.హృదయ రాజు(డీఐ ఈఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ కోట గద్వాలలో ఇంటర్ విద్యార్థులకు హెచ్సిఎల్‌టెక్‌బీ-లో ఈ నెల 14న శుక్రవారం రోజు సాఫ్ట్వేర్ రంగంలో డీపీవో పోస్టు కొరకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులు హృదయ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల జిల్లాలో హెచ్‌సిఎల్ టెక్ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రాము కొరకు సీఇసీ, హెచ్ఇసి, ఒకేషనల్, గ్రూపులతో 2024 లో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఈ నెల 14న శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కో ఎడ్యుకేషన్, గద్వాల నందు మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి యం.హృదయ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ, ప్రైవేటు కళాశాలలో 2024 లో పూర్తి చేసుకున్న హెచ్ఇసి, సీఇసీ,ఒకేషనల్ కోర్సులలో 75 శాతం మార్కులు సాధించిన అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికేట్ నకలు,ఇంటర్మీడియట్ పాస్ ఆన్లైన్ సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్, స్థలానికి ఒక సెట్ జిరాక్స్ కాఫీ తో హాజరుకావాలన్నారు.

విశ్వాసంతో పనిచేస్తే మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది...

-మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన టీఆర్ఎస్ నాయకుడు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్

మాజీ సీఎం కేసీఆర్‌తో టీఆర్ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్

కల్వకుర్తి, జూన్ 11 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలకారకుడు, తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ ను ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కల్వకుర్తి టీఆర్ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ వాదానికి బహు జన వాదం కలుపుతూ రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకొని రావడానికి కృషి చేయా లని, అప్పుడే మీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని కేసీఆర్ భరోసా ఇచ్చారన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పుంజుకుంటుందని, మీరందరు కష్టపడి పనిచేసి పార్టీ పునర్ నిర్మాణానికి పునాదులు వేయాలన్నారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు

లక్కి డిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక..

లక్కిడిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్...

లక్కీ డిప్ తీసుకున్న కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త : బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థులు ఉచితంగా చదివేందుకు నిబంధనల ప్రకారం లక్కి డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరేందుకు 57 సీట్లు (నాన్ రెసిడెన్షియల్), ఐదో తరగతిలో చేరేందుకు 59 సీట్లు (రెసిడెన్షియల్) కేటాయించగా మొత్తం 833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో 33శాతం రిజర్వేషన్లు బాలికలకు కేటాయించగా, మిగిలిన సీట్లను జనరల్ కోటాలో లక్కిడీప్ తీసినట్లు చెప్పారు అదేవిధంగా ఆయా తరగతిలో రిజర్వేషన్లు ఉన్న బాలికలు,జనరల్ కోటాలో పది మంది చొప్పున అదనంగా వెయిటింగ్ లిస్టులో ఉంచేందుకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఆయా తరగతుల్లో చేరకుంటే ప్రాధాన్య క్రమంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయిస్తామని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారిని శ్వేతా ప్రియదర్శిని తెలిపారు. ఎంపికైనా విద్యార్థులు ఈనెల 12న తమ ధృవపత్రాలను తీసుకుని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో యస్.సి కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల

సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి : డీఈఓ

సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 11 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులకై సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ బుధవారంతో పూర్తైందని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.గోవిందరాజులు తెలిపారు. మంగళవారం నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయంలో పీటీలు, పండితుల విద్యాఅర్హతల ధృవపత్రాల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న 154 తెలుగు పండితులు, 129 మంది హిందీ పండితులు, 62 వ్యాయామ ఉపాధ్యాయులు, ముగ్గురు ఊర్దూ ఉపాధ్యాయులు తమ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికై తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకున్నట్లు డీఈఓ పేర్కొన్నారు. జిల్లాలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతలు ప్రక్రియను వేగవంతం చేసినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియలో నోడల్ అధికారి కుర్మయ్య, ఏసీ.రాజశేఖర్‌రావు, సెక్టోరియల్ అధికారులు బరుపటి వెంకటయ్య, షర్ఫుద్దిన్, నూరుద్దీన్, ఎస్జీఎఫ్ కార్యదర్శి పాండు, జీహెచ్ఎం తిరుపతయ్య, రాష్ట్రీయ పండిత పరిషత్ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

విద్యాసంవత్సరంలో ఒడుదుడుకులకు తావివ్వకండి..!!

-ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ సూచన..

భూత్పూర్,జూన్ 11,ప్రభాతవార్త : జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ 2024-25 విద్యా సంవత్సరంలో ఎలాంటి ఒడుదుడుకులకు తావివ్వకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ,తమ విద్యా సంస్థల్ని ఈ విద్యా సంవత్సరం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రిగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా)జిల్లా అధ్యక్షుడు బి లక్ష్మణ్ మహబూబ్‌నగర్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల కరస్పాం డెంట్లకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఈ నెల 12నుంచి పాఠశాలలు ఆరంభమౌతున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ల ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేకుండా విద్యాసంస్థల్ని నడపరాదని,పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తమ పాఠశాలల్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన తర్వాతే కొనసాగించాలని,రెన్యూవల్‌ను కూడా సకాలంలో పూర్తి చేసుకుని,కొన్ని పాఠశాలలు అప్‌గ్రేడ్ చేసేందుకు ధరఖాస్తుచేసుకున్న వారు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో తమ విద్యాసంస్థలకు సంబంధించిన ఎవైనా అభ్యర్థనలు పెండింగ్‌లో ఉన్నట్లయితే తమను వెంటనే సంప్రదించాలని లక్ష్మణ్ కోరారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎవైనా సమస్యలతో సతమతమవుతుంటే వారు తమ వద్దకు వచ్చి తామెదుర్కొంటున్న సమస్యల్ని విన్నవిస్తే తగిన పరిష్కారం అయ్యేలా ట్రస్మా తరఫున తాము అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషిచేస్తామని లక్ష్మణ్ తెలిపారు.నేటి నుంచి పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు జిల్లా ట్రస్మా తరఫున వారికి శుభాశీస్సులు తెలిపారు.

ప్రజల్లో భక్తి భావం పెంపొందించుకోవాలి బిజెపి రాష్ట్ర నేత వెల్లడి

స్వామిని దర్శించుకుంటున్న బిజెపి రాష్ట్ర నేత లక్ష్మీకాంత్ రెడ్డి

ఆత్మకూర్ జూన్ 11 ప్రభాతవార్త : సమాజంలో ప్రజలు భక్తి భావం పెంపొందించుకుంటేనే శాంతి సామరస్యాలు మేలుకొని ఎందుకు అవకాశం ఏర్పడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఆత్మకూరు మండలంలోని గుంటిపల్లి గ్రామంలో జరిగిన లింగమయ్య పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భవంతోనే చిన్న పెద్ద గౌరవంతో పాటుగా సమాజంలో విలువలు పెంపొందించగలుగుతామని ఆయన సూచించారు గ్రామంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే లింగమయ్య పండుగ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి లింగమయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎడ్దుల రాజు ప్రధాన కార్యదర్శి, ఎల్లన్న బీజెవైఎం బిజెపి నాయకులు వెంకట రాములు, రాజు ,మధు, ఎల్లన్న ,రవి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి వామపక్షాల డిమాండ్

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని ఎంఈఓకు వినతి పత్రం సమర్పిస్తున్న వామపక్షాల నాయకులు

ఆత్మకూర్ జూన్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి విద్యా వ్యవస్థల్లో భాగంగా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి ఈ మేరకు మంగళవారం రోజు సిపిఐ సిపిఎం ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల విద్యాధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని జీఓ నెంబర్ ఒకటి విడుదల చేసినప్పటికి ప్రైవేటు పాఠశాల యాజమాన్లు మాత్రం ఇష్టానుసారంగా అదిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు మఖ్తల్ నియోజకవర్గంలోని పలు ప్రైవేటు పాఠశాలలో దుస్తులు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు జిల్లా ఉన్నతాధికారులు ప్రైవేట్ పాఠశాలల పని తీరుపై తనిఖీలు నిర్వహించి విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధిక ఫీజులు వసూలను నియంత్రించాలని వారు విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆత్మకూర్ అమర్‌చింత మండలాలలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు ప్రసాద్ మోషా రాజు, భీమన్న లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు..

గ్రామ పంచాయతీ నుంచి తీసుకెళ్తున్న బోనం

బొడ్రాయికి నీటిశుద్ధితో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

వెల్దండ, జూన్ 11 ప్రభాతవార్త:వెల్దండ మండల కేంద్రంలో వార్షికోత్సవ సంబురాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మొదటగా గ్రామ పంచాయతీ బోనాన్ని బొడ్రాయి వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి సమర్పించారు. బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను బొడ్రాయి వద్దకు తీసుకొచ్చి నీటితో శుద్ధి చేసి తమ మొక్కలను చెల్లించుకున్నారు. అదే విధంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అదే విధంగా చొక్కన్నపల్లి గ్రామంలో కూడా బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బీజేపీ నాయకులు వై.విజయేందర్‌రెడ్డి, నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శ్రీను ముదిరాజ్, తంబాలు, లక్ష్మయ్య, ప్రభాకర్‌తో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎంపీ మల్లురవికి ఘన సన్మానం...

వెల్దండ, జూన్ 11 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన డాక్టర్ మల్లురవిని హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ మల్లురవి గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవాలతో నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పర్చాలని వారు కోరారు. సన్మానించిన వారిలో తక్కళ్లపల్లి శేఖర్, పుల్లయ్య, వెంకటయ్య, విమల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

కల్వకుర్తిటౌన్, జూన్ 11 ప్రభాతవార్త:మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 95 శాతం పాఠ్య పుస్తకాలు, ఒక జత ఏకరూప దుస్తులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ బాసు నాయక్ చేతుల మీదుగా అందించారు. మిగిలిన 5శాతం పాఠ్య పుస్తకాలు త్వరలో రాగానే పంపిణీ చేస్తామని, అదే విధంగా మరో జత ఏకరూప దుస్తులు త్వరలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులు అందజేయాలని ఎంఈఓ పేర్కొన్నారు.

మిషన్ భగీరథ నల్లా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు..

కల్వకుర్తిరూరల్, జూన్ 11 ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో మిషన్ భగీరథ మంచి నీటి నల్లాల వివరాలను ఎంపీడీఓ వెంకట్‌రాములు ఆధ్వర్యంలో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందిస్తుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధ జలాలను దుర్వినియోగం చేయకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో నల్లాలను సక్రమంగా బిగించుకొని శుద్ధ జలాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది స్కైలాబ్, తదితరులు ఉన్నారు.

పాఠ్యపుస్తకాల వితరణ..!!

భూత్పూర్,జూన్ 11,ప్రభాతవార్త : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు బుధవారం ఎమ్మార్సీ భవన్‌లో ప్రభుత్వంచే ఉచితంగా పంపిణీ చేస్తున్న పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తుల్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల నోడల్ అధికారి,తాటిపర్తి జీహెచ్ఎం సంగీత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండలంలోని మొత్తం 52పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తల్ని పంపిణీ చేశారు.పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు స్వీకరించినవారిలో పెద్దతండా హెచ్ఎం రాఘవేందర్,కరివెన హెచ్ఎం కృష్ణయ్య,టీక్యాతండా హెచ్ఎం బాల్‌రాజ్,పీఎస్ కొత్తూర్ హెచ్ఎం రమేష్ ,పీఎస్ గర్ల్స్ హెచ్ఎం ప్రభాకర్ తదితరులతో పాటు సీఆర్‌పీలు ఇక్రమ్,ఠాగూర్,నాగేంద్రం తదితరులున్నారు.

బీసీ కులాల గణన చేపట్టాలి

స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కృష్ణ యాదవ్, మధుసుధన్ బాబు

గద్వాల ప్రతినిధి జూన్11 ప్రభాతవార్త: ఆరు నెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి , స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలని బీసీ కులాల ఐక్య వేదిక నాయకులుబూర్గు పల్లి కృష్ణ యాదవ్, మధు సుధన్ బాబు లు మంగళవారం డిమాండ్ చేశారు, బీసీల కు హామీ ఇచ్చిన, సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగుస్తున్న బీసీ కులాల గణన, చేపట్టక పోగా, సకాలంలో నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లా రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు మెమోరాండం అందజేసినరు. బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు సూధన్ బాబులు అనంతరం మట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకేరోజులో సకలజనుల సర్వే నిర్వహించి సబండ వర్గాల ప్రజలసంపూర్ణ సమాచారాన్ని, సేకరించిందని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉంటే వారం గడువు లోపల రాష్ట్రంలోని బీసీల కులాల జనాభాగణన సంపూర్ణంగా చేపట్టవచ్చు అని, ఆలస్యం చేయడం కేవలం రాజకీయ కారణమేనని, తక్షణమే ముఖ్యమంత్రి, బీసీ కులాలగాణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేని యెడల బీసీ సేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ శ్రీను యాదవ్, వెంకట్, రాములు, గొడుగు నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా రుణ సహాయం అందించాలి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి

గద్వాల ప్రతినిధి జూన్11 ప్రభాతవార్త: జిల్లాలో వెరిఫికేషన్ అయినటువంటి లబ్దిదారునికి శిక్షన ద్వారా ఋణం సౌకర్యం అందించాలని జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. గ్రామ పంచాయతీల పిరిధిలోగల లబ్దిదారుల అప్లికేషన్ను పంచయతీ సెక్రెటరీల ద్వారా వెరిఫికేషన్ చేయించాలని బి.జె.పి జిల్లా అధ్యక్షులు రామ చంద్రా రెడ్డి కోరారు. పిఎం విశ్వకర్మ యోజన పతకం క్రింద 18 వృత్తులకు సంబంధించి జిల్లాలో దాదాపు 3 వేల మంది లబ్దిదారుల ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్నారు. జిల్లాఓని పురపాలక సంఘం ద్వారా అప్లైచేసుకున్న లబ్దిదారుల అప్లికేషన్స్ వెరిఫికేషన్స్ చేయడం జరిగిందన్నారు. కానీ గ్రామపంచామంతీల పరిధిలోగల లబ్దిదారుల అప్లికేషన్స్ ఇంత వరకు వెరిఫికేషన్స్ చేయలేదన్నారు. కావున పంచాయితి సెక్రెటరీల ద్వారా వీరి అప్లికేషన్స్ వెరిఫికేషన్స్ ప్రక్రియ వెంటనే జరిపించగలరని, జిల్లాలో వెరిఫికేషన్స్అయినటువంటి లబ్దిదారులకుశిక్షిణ ఇప్పించి తదనంతరం వృత్తుల అధారంగా శిక్షణ పొందిన లబ్ధిదారుకు బ్యాంకుల ద్వారా ఋణం పొందడానికి అనుమతి ఇవ్వగలరని అయన కలెక్టర్ ను కోరారు.

కరాటే విద్యార్థులకు మెడల్స్ అందజేత

విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న దృశ్యం

మక్తల్, జూన్11 ప్రభాతవార్త: మాస్టర్ బుడోఖాన్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా కరాటేలో శిక్షణ ఇచ్చి, పోటీల్లో నైపుణ్యం సాధించిన వారికి వివిధ బెల్టులు, సర్టిఫికెట్లను అందజేసినట్లు ఫౌండర్, చీఫ్ ఎగ్జామినర్ సయ్యద్ ఇస్మాయిల్ తెలిపారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు సెలవుల్లో కరాటే శిక్షణ ఇచ్చామని అన్నారు. కరాటేతో మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం అందుతుందని తెలిపారు. దీంతో పాటు జులై 21న హైదరాబాద్‌లో జరగనున్న నేషనల్ కరాటే కాంపిటిషన్‌కు 20 మందికి పైగా విద్యార్థులు ఎంపిక య్యారని తెలిపారు.కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఆరిఫ్, విద్యార్థులు నందిని, విష్ణు, తజమూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్సు, బైక్ ఢీకొని యువకుడికి గాయాలు

ప్రమాదంలో గాయపడ్డ ఆంజనేయులుగౌడ్

బిజినేపల్లి,జూన్ 11 ప్రభాతవార్త: మంగనూరు గ్రామంలో నాగర్‌కర్నూల్ నుండి మహబూబ్‌నగర్ వెళ్తున్న ఆర్టీసి బస్సుకొత్త బస్టాండ్ సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన ఆంజనేయులుగౌడ్ తన సొంత బైక్‌పై గ్రామ శివారు నుండి గ్రామంలోకి వస్తుండగా ఒక్కసారిగా ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.వెంటనే యువకున్ని 108 అంబులెన్స్‌లో నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.

కిడ్నీ వ్యాధి బాధిత మహిళకు నగదు అందజేత

గద్వాల ప్రతినిధి జూన్11 ప్రభాతవార్త: అనంతరం గ్రామానికి చెందిన సుచరిత వయసు (41) భర్త నాగరాజు అనే మహిళకు రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. దీనికి తోడుగా మరోక సమస్య ఊపిరితిత్తులో నీరు చేరి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులకు గురి అనుతున్నాది. భర్త నాగరాజు దినసరి కూలి పనిచేసి సంపాదించిన డబ్బులన్నీ కూడా కుటుంబాన్ని గట్టెక్కించడమే గగనంగా మారింది. తనకు ఉన్నంతలో భార్య సుచరితను ఆస్పత్రిలో డాక్టర్లకు చూయించిన కానీ వైద్యానికి సరిపడ డబ్బులు లేకపోవడంతో గద్వాల సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థను ఆశ్రయించగా వెంటనే స్పందించిన సంస్థ సభ్యులు మంగళవారం అనంతరం గ్రామంలోని నాగరాజు నివాసం దగ్గరకు చేరుకోని కిడ్నీ బాధితురాలు సుచరితకు ఆస్పత్రి ఖర్చు నిమిత్తమై 42000 /- వేలు అందించి తమ మానవతాని చాటుకున్నారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ నాయొక్క అనారోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆర్థిక సహాయం అందించిన సంస్థల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో గద్వాల సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

● వనపర్తి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

వీపనగండ్ల జూన్11 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకోసం కృషి చేయాలని వనపర్తి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఉపాధ్యాయులను కోరారు ఆయన మంగళవారం నాడు వీపనగండ్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను, ఎం.ఆర్సి.వీపనగండ్ల ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ సందర్శించడం జరిగింది నేటి నుండి పాఠశాలలను ముస్తాబు చేసి, అలంకరించి పాఠశాలల ప్రారంభానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెలియజేశారు అలాగే డ్రాప్ అవుట్ విద్యార్థులపై ప్రత్యే శ్రద్ధ వహించి అందరూ పాఠశాలకు పనులు పర్యవేక్షించారు. అదేవిధంగా పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా మండల కేంద్రంలో వివిధ పాఠశాలలకు జరుగుతున్న పాఠ్యపుస్తకాల పంపీణీని పర్యవేక్షించారు. అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యయులు రేపు విద్యార్థులకు అందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులుతో పాటు ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలేశ్వరమ్మ, శ్రీనివాసులు,పరమేష్, స్వామి,సత్యనారాయణ, సి.ఆర్.పిలు వెంకటేష్, నాగరాజు, ఐఈఆర్‌పి రాములు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైనది

పదవి విరమణ పొందడం అనేది ముఖ్యమైన ఘట్టం: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పదవి విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

మక్తల్ రూరల్, జూన్ 11 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లింగంపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. చంద్రశేఖర్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైనదని ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని మహోన్నతమైన ఈ పదవిలో ఉండి ఈరోజు పదవి విరమణ పొందడం అనేది ముఖ్యమైన ఘట్టం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో మంది విద్యార్థులను కలెక్టర్లుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా కొన్ని వందలాది మంది జీవితాలను తీర్చిదిద్దే మహోన్నతమైన పదవి ఈ ఉపాధ్యాయ పదవి అని కొనియాడారు. ఉపాధ్యాయ పదవి అని కొనియాడారు. ఉపాధ్యాయ పదవి అన్నపదాల కన్నా విలువైనదని ఒక ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటాడని మీరు చేసిన సేవలు ప్రతి విద్యార్థి జీవితాలలో వెలుగు నింపుతాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు వచ్చే ఎమ్మెల్యే నిధుల్లో 30 శాతం నిధులను విద్యకు కేటాయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంఈఓ వెంకటయ్య అన్ని మండలాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన ద్వారా మనిషికి ప్రశాంతత

మొదటి పేజీ తరువాయి భాగం..

నామస్మరణతో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని సూచించారు. ఆలోచనలకు ఆధ్యాత్మికత తోడైతే అవి ఆత్మాన్వేషణ దిశగా మరలుతాయని లోకంలో ఏది నిత్యమో, ఏది అనిత్యమో తెలుసుకునే వివేకాన్ని ప్రసాదిస్తాయని వివరించారు. మనం చేపట్టే ఎలాంటి కార్యకలాపాలకైన ఆలోచనలే ఆధారం అని, అవి మంచివైతే సత్సంకల్పాలకు శ్రీకారం చుడతాయి అన్నారు. అయోధ్యలో పుట్టిన రాముడు మంచితో సమిష్ట చేయగలిగాడు కాబట్టి కోట్లాదిమంది రామున్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఇలాంటి ఆలయాల అభివృద్ధి వల్ల ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసి అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు అడుగులు వేయడానికి ఎంతో దోహదపడతాయన్నారు. జీవులు చిన్నవైన సమిష్టిగా ఎంత బలంగా ఉంటాయో, మనుషులు జీవుల కంటే ప్రత్యేకమైన జీవన విధానం ఉంది కాబట్టి సమిష్టిగా ఉండేందుకు ఆధ్యాత్మికత ఎంతో తోడ్పడుతుందన్నారు.రిటైర్డ్ ఇంజనీర్ సందడి రంగారెడ్డి ఈ ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించేందుకు కృషి సలిపారని ఆయన బాటలో ఆలయ కమిటీ అన్ని విధాల ముందుకు తీసుకుపోవడం సంతోషాన్నిచ్చిందన్నారు. దేవాలయాల్లో భజనలు, కీర్తనలు, భగవద్గీత పారాయణాలు ఆధ్యాత్మికత ఆనందాన్ని పొందేలా ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రకృతి రమణీయం మధ్య ఆలయ ప్రాంగణంలో పేదలకు కళ్యాణ మండపం నిత్య అన్నదాన సత్రం గోశాల తనను ఎంతగానో ముగ్ధున్ని చేశారని భవిష్యత్తులో తెలంగాణ ప్రాంతంలోని ఈ ఆలయం ఒక ప్రత్యేకతను చాటుకోబోతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డి ఆలయ సమీపంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయడం ఈ ప్రాంతంలోని నాయకులు అభివృద్ధిని కొనసాగించేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. అంతకు ముందు మాజీ ఎంపి రాములు మాట్లాడుతూ వట్టెం ఆలయంలో ప్రతిఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు నిత్య పూజలు ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభతో పాటు భక్తి భావాన్ని పెంపొందించేలా ఉన్నాయని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకే తలమానికంగా వట్టెం ఆలయం వెంకటాద్రి రిజర్వాయర్లు భవిష్యత్తులో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. బార్ కౌన్సిల్ ఛైర్మన్ అనంత నరసింహారెడ్డి మాట్లాడుతూ తాను నమ్ముకున్న పార్టీకి అంకిత భావంతో పనిచేస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతాడని చెప్పేందుకు గవర్నర్ ఒక ఉదాహరణగా చెప్పుకొచ్చారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పట్టుదలతో పనిచేశారు కాబట్టే ఆయన ఈ స్థానంలో ఉండడం తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేశానన్నారు. అంతకు ముందు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి గోశాలలో ఆవులకు సేవ చేశారు మొక్కలు నాటి ఆలయ అభివృద్ధి కమిటీలో చర్చించారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచార సుందర్‌రెడ్డి, దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు సందడిప్రతాపరెడ్డి, సందడి నరెందర్‌రెడ్డి, బిజెపి నాయకురాలు బంగారు శృతి, రిటైర్డ్ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, నిత్య అన్నదాన సత్రం ఛైర్మన్ వాస ఈశ్వరయ్య, కార్పోరేటర్ భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ అమృత్‌రెడ్డి, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, బిజెపి నాయకులు బాల్‌రెడ్డి,అతినారపు తిరుపతయ్య,వెంకట్‌రాములుగౌడ్,దొడ్ల నారాయణరెడ్డి,న్యాయవాది రాజశేఖర్, సుందర్‌రెడ్డి, మహాలక్ష్మి, చంద్రకళ, దోమ తిరుపతిరెడ్డి,నారాయణచారి, భూషయ్య, ఓంకార్ తదితరులు ఉన్నారు.

పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

ఆలయ సన్నిధిలో మొక్కలు నాటిన గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

కరెంటు షాక్‌కు గురై ప్రాణాపాయ స్థితిలో యువకుడు

విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్న గ్రామ ప్రజలు

విద్యుద్ఘాతంతో గాయాలపాలైన యువకుడు

చేతికి అందేలా కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

మహ్మదాబాద్, జూన్ 11 ప్రభాతవార్త: మహ్మదాబాద్ మండల పరిధిలో దేశాయ్‌పల్లి గ్రామంలో అనేమోని వెంకటయ్య పొలంలో విద్యుత్‌మెన్ తీగలు కిందికి ఉండడం వలన మంగళవారం ఉదయం 11 గం.ల సమయంలో అదే గ్రామానికి చెందిన దొంగల రాములు కుమారుడు బాలరాజ్ గొర్రెల కాపరి రోజువారిగా గొర్రెలు మేపుకుంటూ మంద వెంబడి వెళ్తున్న బాలరాజు విద్యుత్ తీగలను గమనించకుండా అలాగే ముందుకు వెళ్లడంతో అతని మెడకి విద్యుత్ తీగలు తగిలి కరెంటు షాక్‌కు గురయ్యాడు. అక్కడే పొలం పనులు చేస్తున్న దొంగల లక్ష్మి, అనేమొని చెన్నమ్మ గమనించి బాధితుడి కుటుంబ సభ్యులకు విషయం చెప్పడంతో హుటాహుటిన అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ ఎస్‌విఎస్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్లు ఐసీయూలో చేర్చారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరగకుండా విద్యుత్ అధికారులపై తక్షణమేచర్యలు తీసుకోవాలని దేశాయపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కిరాణం డబ్బాలో చోరీ

పరిశీలించిన ఎస్సై, ఫింగర్ ప్రింట్ క్లూస్ టీం

చోరీ జరిగిన చరిత కిరాణం స్టోర్స్

ఇటిక్యాల, జూన్ 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారి జింకలపల్లి స్టేజీలో అర్ధరాత్రి చరిత్ర కిరాణం స్టోర్ డబ్బాలో ఉంచిన 30 వేల నగదు, 10 వేల రూపాయల విలువ గల సిగరెట్లు ఇతర వస్తువులను షెటర్‌ను బలవంతంగా తొలగించి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించి ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. చరిత కిరాణం స్టోర్ డబ్బా యజమాని సుధాకర్ గత 5 సంత్సరాలుగా 44వ నంబర్ జాతీయ రహదారి అంచున జింకలపల్లి స్టేజీలో చరిత కిరాణం స్టోర్ డబ్బాను అందులో సిగరెట్లు, కూల్ డ్రింక్స్, ఇతర వస్తువులను అలాగే ఆధార్‌కార్డు ద్వారా ఏటిఎం కార్డు ద్వారా వినియోగదారులకు కమిషన్ పద్ధతిలో నగదును ఇస్తూ ఆయన భార్యతో కలిసి కిరాణం స్టోర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రాత్రి 9.30 గం.ల సమయంలో రోజువారిగా స్టోర్ డబ్బాకు తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. యధావిధిగా మంగళవారం తెల్లవారుజామున 6 గం.ల ప్రాంతంలో కిరాణం స్టోర్ డబ్బాను తెరిచేందుకు సుధాకర్ రాగా అప్పటికే షెటర్ కొంతమేర తెరుచుకుని ఉండడంతో దొంగతనం అయిన విషయాన్ని గ్రహించాడు. దొంగతనం జరిగిన విషయాన్ని ఇటిక్యాల పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వెంకటేష్ సిబ్బందితో కలిసి వెళ్లి దొంగతనం జరిగిన కిరాణం స్టోర్ డబ్బాను పరిశీలించారు. అంతేకాక జిల్లా కేంద్రం నుండి ఫింగర్ ప్రింట్ క్లూస్ టీం టెక్నిషియన్లను కూడా అక్కడికి రప్పించి కిరాణం స్టోర్ డబ్బాలో క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో స్టోర్ యజమాని సుధాకర్ 30వేల నగదుతో పాటు 10వేల రూపాయల విలువల గల సిగరెట్లు ఇతర వస్తువులు కలిపి 40వేల రూపాయలు ఉంటుందని యజమాని సుధాకర్ తమకు ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదుదారుని మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. అయితే కిరాణం స్టోర్ డబ్బాలో ఉన్న సిసి కెమెరా నెల రోజులుగా పని చేయడం లేదని స్టోర్ యజమాని సుధాకర్ వివరించారు.

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై కమిటీ వేయాలి

◆ సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్

ఇటిక్యాల, జూన్ 11 ప్రభాతవార్త: ఎంతో మంది కష్టపడి చదివ రాసిన నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వాలు విచారణ కమిటీ నియమించాలని ఒకే సెంటర్‌లో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులందరికీ టాప్ ర్యాంక్‌లు రావడం, అనుమానాలకు తావిస్తుందని ఇలా రావడం వలన కష్టపడిన విద్యార్థుల శ్రమను దోచుకోవడమే అవుతుందని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు సంపాదిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని విద్యార్థుల శ్రమను, తెలివితేటలు, కాలాన్ని వారి జీవితాల్ని కార్పోరేట్ విద్యా సంస్థలు నాశనం చేశాయని, విద్యార్థులకు తెలివి తేటలు కాకుండా,మార్కులు సంపాదించే మర యంత్రాలుగా తయారు చేస్తున్న ప్రభుత్వాలు కార్పోరేట్ విద్యా సంస్థలను నిరోధించకపోతే కార్పోరేట్ విద్యా మాఫియాగా తయారవుతుందని ఆరోపించారు. నీట్ పరీక్ష విషయంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉన్న అనుమానాల్ని నివృత్తి చేయాలని, లేని ఎడల అన్ని కార్పోరేట్ విద్యా సంస్థలను ముట్టడించి, తదుపరి కార్యాచరణ చేపడతామని, సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు.

అన్ని శాఖల అధికారులతో విస్తృత సమావేశం

అధికారులతో మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ రూరల్, జూన్ 11 ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని మండలాల ఎంపిడిఓలు, వైద్య శాఖ, మున్సిపాలిటీ, మార్కెటింగ్ శాఖ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలకు అధికారులందరూ అందుబాటులో ఉండాలని, గ్రామస్థాయిలో అందరి అధికారులకు త్రాగునీరు పరిశుభ్రత వంటి అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుకునే మార్గాలను సుగమమం చేయాలని, పట్టణాల్లో ఉన్న డ్రైనేజీలను ఎప్పటికప్పుడు, పరిశుభ్రత పాటిస్తూ ప్రజలకు రోగాలకు దూరంగా ఉండే విధంగా చూపించాలని అధికారులకు కీలక సూచనలు చేశారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

◆ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ జూన్ 11 ప్రభాతవార్త: మఖ్తల్ నియోజకవర్గంలోని ఉమ్మడి ఆత్మకూర్ అమరచింత మండలాల్లో విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం కలిగించకుడదని మఖ్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి విద్యుత్ అధికారులను ఆదేశించారు మంగళవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసలు స్వగృహంలో ఎమ్మెల్యే విద్యుత్ అధికారులు, బిజెపి అధికారులతో ఫోన్లో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఆత్మకూరు మండలంలో విద్యుత్ సమస్య పట్ల ప్రజలు ఇక్కట్లకు గురవుతున్న విషయాన్ని తన దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే విద్యుత్ అధికారులనుపై విధంగా ఆదేశించారు. అంతేకాకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు అనుసంధానమైనటువంటి డిస్ట్రిబ్యూటరీ ఆరు కాలువ ద్వారా సాగునీటి పంపిన విషయంలో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా నీటి సరఫరా విషయంలో ఉన్నత అధికారుల ఆదేశాలతో కిందిస్థాయి అధికారులు రైతులకు నీటి సరఫరా అందించాలని ఆయన కోరారు. అంతుకాకుండా మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లవేళలా తన సంప్రదించి సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించినట్లుగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగలి గంగాదర్ గౌడ్ మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ నాయకులు రమేష్ జహంగీర్ రఫీక్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

లింగమయ్య స్వామిని దర్శించుకున్న మఖ్తల్ ఎమ్మెల్యే

గుంటిపల్లిలో లింగమయ్య స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ జూన్11 ప్రభాతవార్త: మఖ్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో మంగళవారం రోజు లింగమయ్య స్వామి జాతర సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు లింగమయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని దాదాపు ఐదు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే లింగమయ్య పండుగకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రామస్తుల కోరిక మేరకు మఖ్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మంగళవారం సాయంత్రం గ్రామంలో పర్యటించిన అనంతరం లింగమయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తి భావం ఏర్పరుచుకోవాలని తద్వారా సమాజంలో శాంతి సమరస్యాలు పెనుగొండుతాయని ఆయన అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే వెంబడి కాంగ్రెస్ నాయకులు తులసిరాజుయాదవ్, పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, రహమతుల్లా ,వెంకట నరసింహరావు, ఆంజనేయులు ,మొగలి గంగాధర్‌గౌడ్‌తదితరులతోపాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తెల్కపల్లి, జూన్11 ప్రభాతవార్త: మండల పరిధిలోని గట్టు రాయిపాకుల గ్రామానికి చెందిన తైలి శ్రీశైల ం అనారోగ్యానికి గురై మృతి చెందడంతో బాధిత కుటుంబానికి

సంక్షేమ అభివృద్ధి సమర్థవంతంగా అమలు చేయాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శాఖల వారిగా సమీక్ష
- రామిరెడ్డిగూడెం వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను అధికారులు తనిఖీ చేయాలి
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

హాజరైన అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 11 ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు ప్రగతిని వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన పాఠశాలల్లో రిపేర్, మౌలిక వసతులు పనులు ప్రగతి, పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ, త్రాగునీరు సరఫరా, మిషన్ భగీరథ నీటి సరఫరా, మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే ఎన్సీ, ఎస్టీ, బిసి సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో శాఖల వారిగా చేపట్టిన పనులను సుదీర్ఘంగా సమీక్షించి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పనులపై అధికారులు దృష్టి సారించాలని, ప్రజా సంక్షేమంకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఒక టీమ్‌లాగా పని చేయాలని, మహబూబ్‌నగర్ నియోజకవర్గంను జిల్లాను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని ప్రజల ఆకాంక్షల కనుగుణంగా అధికారులు బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొత్త ప్రభుత్వానికి వెన్నముకగా నిలిచి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. జిల్లాలో పని చేస్తున్న అధికారులు ప్రజా సంక్షేమం దృష్ట్యా మానవీయ కోణంలో ఆలోచించి ప్రజలకు సేవలు అందించాలని, జిల్లాలో పని చేసిన కాలంలో బాగా పని చేసి తీపి గుర్తులు, మంచి జ్ఞాపకాలతో వెళ్లాలని అన్నారు. వెనుకబడిన జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉందని ఛాలెంజ్‌గా తీసుకుని పని చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములు, ఇరిగేషన్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. గతంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ స్థలాలను రికవరీ చేయాలని అన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన పనుల గురించి వివరించారు. జిల్లాలో మొదటి దశలో 490 పాఠశాలల్లో పనులు చేపట్టినట్లు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ మహిళా సంఘాల విఓలతో విద్య, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనులు జిల్లాలో 70 శాతం పూర్తి చేసినట్లు వివరించారు జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా త్రాగునీటి సౌకర్యం, విద్యుదీకరణ, టాయిలెట్‌లు వాడుకలో తీసుకురావడం, మరమ్మతు పనులు, విద్యార్థినిలకు టాయిలెట్‌ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. రెండవ దశలో 152 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు. మొదటి, రెండవ దశలో 642 పాఠశాలల ద్వారా మౌలిక వసతులు, రిపేర్‌లు, పెయింటింగ్, డ్యూయల్ డెస్క్‌లు, గ్రీన్ చాక్‌బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలు ప్రారంభం రోజున ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి ఇక జత యూనిఫాం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి 95శాతం పూర్తిచేసి ఆయా పాఠశాలలకు విద్యార్థులకు పంపిణీ నిమిత్తం అందజేసినట్లు తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలో, మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనుల ప్రగతి వివరించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గత సంవత్సరంతో పోల్చితే మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 21 శాతం, జిల్లాలో 18 శాతం ఫలితాలు పెరిగినట్లు వెల్లడించారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా, త్రాగునీటి సరఫరాపై సమీక్షించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి సరఫరాలో అధికారులు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నారని అన్నారు. అధికారులు పేపర్‌పై ఉన్న లెక్కలకు క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి ప్రాంతాలు ఉన్నాయని, ప్రెషర్ సరిగా రాకపోవడం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 23146 గృహాలకు నల్లా కనెక్షన్‌లు ఇచ్చినట్లు అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడున్న డిమాండ్ మేరకు నల్లా కనెక్షన్‌లు ఏర్పాటు చేసినట్లు ఎత్తైన ప్రాంతాల్లో కొత్తగా డెవలప్ అయిన కాలనీలో త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలననుసరించి జిల్లాలో సోమవారం నుండి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే ప్రారంభించినట్లు, మిషన్ భగీరథ అధికారులు కాకుండా పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి ద్వారా సర్వేను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 10 రోజులపాటు సర్వేలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎన్ని గృహాలకు నల్లా కనెక్షన్‌లు ఇచ్చారు, నల్లా కనెక్షన్ ఇచ్చిన చోట త్రాగునీరు సక్రమంగా సరఫరా అవుతోందా పరిశీలించి ప్రభుత్వానికి రిపోర్టు అందజేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా అక్రమంగా త్రాగునీటి తరలిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, రామిరెడ్డిగూడెం వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్‌నుండి పరిశ్రమలకు అనధికారికంగా నీటిని వాడుతున్నట్లు, అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరా గురించి పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ వివరించారు.పట్టణ ప్రజలకు 40ఎంఎల్‌డికి గాను మిషన్ భగీరథ ద్వారా, పవర్ బోర్‌ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పట్టణం భవిష్యత్ విస్తరణ దృష్టిలో ఉంచుకుని,రాష్ట్ర ముఖ్యమంత్రి శంషాబాద్ నుండి కర్నూల్ వరకు ఇండస్ట్రీయల్‌కారిడార్‌గా రూపొందించే అవకాశం ఉందని, మహబూబ్‌నగర్ పట్టణ విస్తరణ దృష్టిలో ఉంచుకుని 2050 సంవత్సరం వరకు అవసరం తీరేలా డిపిఆర్ తయారు చేయాలని సూచించారు. ఎర్రగుంట చెరువు డ్రైనేజీ వాటర్ కలిసి మురుగునీరు, దుర్వాసన వస్తున్నందున కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో ఉన్నడంప్‌యార్డును తరలించేందుకు అనువైన స్థలం గుర్తించాలని అధికారులకు సూచించారు. మెప్మా ద్వారా వీధి వ్యాపారులకు బ్యాంక్ రుణం పంపిణీ గురించి సమీక్షించారు. మొదట దశలో రుణం మంజూరు చేసిన వారు రుణం చెల్లించేలా వారికి అవగాహన కలిగించి రెండవ విడత రుణం మంజూరుచేయాలని జిల్లా కలెక్టర్ మెప్మా పిడిని ఆదేశించారు. పట్టణంలో సేకరించిన చెత్త నుండి ఎరువు తయారు గురించి తెలుసునన్నారు. రాష్ట్రంలోఉన్న మంచి పద్ధతులను పరిశీలించి చెత్త నుంచి ఎరువు తయారీ నూతన పద్ధతులు అవలంబించాలని అన్నారు. డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం,లబ్దిదారులకు కేటాయిచిన గుర్తించి గృహ నిర్మాణ ఈఈ వివరించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అర్బన్‌లో 2758, రూరల్‌లో 792 మొత్తం 3550 డబుల్ బెడ్ ఇండ్లకు గాను 2993 పూర్తి చేసినట్లు, 346 ప్రగతిలోనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో 2758, రూరల్‌లో 296, హన్వాడలో 496 మొత్తం 3550 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు గురించి సమీక్షించారు. షెడ్యూల్డు కులాల శాఖ, బిసి అభివృద్ధి శాఖ,సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి ద్వారా చేపట్టిన పనులు సమీక్షించారు. ముఖ్యంగా పోస్టు మెట్రిక్‌కు హాస్టల్‌ల వసతి గురించి చర్చించారు.రేషన్ కార్డులు ప్రభుత్వం కొత్తవి మంజూరు చేయనున్నందున గ్రామాల్లో, పట్టణాల్లో రేషన్ షాపులు డిమాండ్ ఉన్నచోట కొత్త జిపిలు ఏర్పడిన చోట రేషన్ షాపులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇండ్లలోకి చేరిన మురుగునీరు

- చిన్నపాటి వర్షాలకి రోడ్ల నిండా జలపాతం
- పారిశుద్ధ్య కార్మికులకు కనీస వసతులు కరువు
- నిద్ర మత్తులో మున్సిపల్ అధికారులు

ఇంట్లోకి చేరిన మురికి నీరు

వనపర్తి ప్రతినిధి జూన్ 11 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో చిన్నపాటి వర్షాలకు మురుగునీరు ఇండ్లలోకి చేరుతుంది. మున్సిపాలిటీ సిబ్బంది మున్సిపాలిటీ అధికారులు నిమ్మకునీరు ఎత్తినట్టు ఎండి నిన్న కురిసిన వర్షాలకు వనపర్తి పట్టణం మొత్తం జలపాతంగా మారింది. పట్టణంలో లక్షల మంది జనాభా నివాసం ఉంటున్నారు. పట్టణంలో ఉండే ప్రజలు లక్షల రూపాయలు పన్నుల రూపంలో మున్సిపాలిటీ కడుతున్నారు. కనీసం మురికి కాలువలలో పేరుకు పోయిన చెత్త చెదారం కూడా తీయలేని దుస్థితి ఏర్పడింది. కనీస సౌకర్యాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు పాలకులు విఫలమయ్యారు. రాబోయే రోజులలో మరిన్ని భారీ వర్షాలు రానున్నాయి. ముందుజాగ్రత్తగా ఎటువంటి పనులు చేపట్టకపోవడం అధికారుల సిబ్బంది, నిర్లక్ష్యపు ధోరణిలో వ్యవహరిస్తున్నారు. వనపర్తి రోడ్ల కాలువలు గాలికి వదిలేసారు. రాబోయే రోజులలో మురుగు కాలువలపై దృష్టి సారించాలని ప్రజలు వ్యాపారస్తులు వాపోయారు.

పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కరువు: వనపర్తి పట్టణంలో మున్సి పాలిటీలో పని చేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారు. నిన్న కురిసిన చిన్నాపాటి వర్షానికి పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మురుగు కాలువ ఉప్పొంగి 10 నుండి 15 ఇండ్లలోకి షాపుల్లోకి నీరు చేరడంతో నిత్యవసర వస్తువులు తడిసి ముద్దయ్యాయి. ఈ ఘటన తన చుట్టూ పక్కల వారు తమ సెల్‌ఫోన్ల లో బంధించి వీడియోలు, ఫోటోలు తీసి అధికారులు ప్రజా ప్రతినిధులకు పంపించడంతో అప్పుడు నిద్రలో నుంచి మెన్సిపల్ అధికారులు మురువు కాలశుభ్రం చేసేందుకు 2 కమాటీలను మురుగు కాల్వ దగ్గరికి తీసుకువెళ్లారు. అక్కడ చూస్తే భారీగా చెత్త పేరుక పోవడంతో మురుగు కాలువ శుభ్రం చేస్తున్న సమయంలోమున్సిపల్ కార్మికులకు కనీస వస్తువులు, గ్లౌజులు, బూట్లు,మాస్కులు, కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు,

కనీస వసతులు లేకుండా పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

మురుగు కాలువలను శుభ్రపరచాలి..

- ఇందిరమ్మ, కూరగాయల వ్యాపారం, వనపర్తి

మున్సిపల్ అధికారులు, రాజకీయ నాయకులు, స్వలాభం కోరకు తప్ప మా నులను పట్టించుకోరు మేం గతంలో ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మున్సిపల్ సిబ్బంది పట్టించుకోలేదు, చిన్నపాటి వర్షాలకు యొక్క ఇండ్లలో కి నీరు చేరు తుంది, ఇప్పుడైనా అధికారుల స్పందించి, మురుగు కాలువలను శుభ్రపరచాలని కోరుతున్నాను

జీవనోపాధి దెబ్బతింటుంది..

- సంజయ్, వెంకటేశ్వర టిఫిన్ సెంటర్, వనపర్తి

రాబోయే కాలం వర్షాకాలం, చిన్న చిన్న వర్షాలకు షాపుల ఎదుట నీళ్లు వచ్చి చేరుతున్నాయి, మా షాపు వచ్చే కస్టమర్లు, నీళ్లను చేపి వెనక్కి వెళ్తున్నారు, జీవన ఉపాధిపై బతుకుతున్న మాకు ఇలాంటి దనివల్ల వ్యాపారం దెబ్బతింటుంది, అధికారులు పట్టించుకోని, సమస్యను తొందరగా పరిష్కారించాలని కోరుతున్నాను

ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం..

- పుట్టపాకల మహేష్, వనపర్తి మున్సిపల్ ఛైర్మన్

వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని ఉన్న ప్రజలందరూ,ఇంటి ముందర ఉన్న డ్రైనేజీలను, మెట్లు కట్టి, డ్రైనేజీలను కబ్జాలు చేస్తున్నారు, దీనివల్ల మురుగునీరు రోడ్లపైనే చేరుతుంది, దీనిమీద ప్రత్యేక దృష్టి పెట్టి, ఇంటి ముందు అన్న అక్రమనకు గురి ఆయిన మెట్లను కూల్చి వేయడం జరుగుతుంది. ప్రజా ప్రతినిధులు,ఇండ్ల ముందు అయినా ప్రజల ఇండ్ల ముందున్న అన్నిటిని కూల్చి వేస్తాం, రాబోయే రోజుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ముందస్తు జాగ్రత్త తీసుకుంటాం.

వెబెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

నులి పురుగు మాత్రలు తప్పనిసరి వేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

కోరడం జరిగింది. ముఖ్యంగా జిల్లా సంక్షేమ శాఖ, విద్యాశాఖ, కళాశాల వాళ్లు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాల్సిందిగా సూచించారు. వేసవి కాలం ముగిసి వర్షాలు కురుస్తున్నందున, నీరు నిల్వ ఉంటుందని, ఈ నిల్వ నీటిలో దోమలు పెరిగి మలేరియా గాని, ఫైలేరియా గాని, చికెన్ గున్యా గాని డెంగ్యూ గాని వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలందరూ తాము వాడిన కూలర్లలోని నీటిని అదేవిధంగా పాత సామాన్లు టెంకాయ చిప్పలు, పాత ప్లాస్టిక్ డబ్బాలో ఉన్న నీటిని కూడా తొలగించుకుంటే దోమల ద్వారా వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చని తెలిపారు. అదేవిధంగా సీఎం ప్రజా వాణి ద్వారా పెండింగ్‌లో ఉన్నదరఖాస్తులు, ఈ ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్లను సంబంధిత అధికారులు వేగవంతంగా పరిష్కారం చేయాలని అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ధాన్యం మిగిలి ఉంటే వెంటనే సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభం రోజున పాఠశాల విద్యార్థులకు ఒకజత యూనిఫాం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేయాలని సూచించారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

గొర్రెల పంపిణీ ఆపేయడం అన్యాయం

- రైతు భరోసా ఎకరాకు రూ.7500 అందజేయాలి
- జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్11 ప్రభాతవార్త: రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా ఆపేయడం సరైంది కాదని, ఆయిల్ పామ్ రైతులకు అందజేయాల్సిన మెయింటెనెన్స్ డబ్బులు సకాలంలో చెల్లించాలని జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 3వ స్థాయి సంఘ వ్యవసాయ శాఖ సమావేశం, వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య అధ్యక్షన సమీక్ష నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్టాండింగ్ కమిటి అధ్యక్షుడు కొడుగల్ యాదయ్య, రాష్ట్ర ప్రభుత్వం కల్తీ పత్తి విత్తనాలను అరికట్టడంలో విఫలం కావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా జూన్ నెలలో అందించే ఎకరాకు రూ. 7500 అందజేయాలని కోరారు. రైతులకు వానాకాలంలో డిఎపి యూరియా అవసరం ఎంతైనా ఉంది. అధికారులు నిల్వలు ఉండే విధంగా చూడాలన్నారు. గొల్ల కురుమలకు ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేయకుండా, కట్టిన డిడిలు తిరిగి ఇవ్వడం అన్యాయమన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అందజేయాల్సిన మెయింటెనెన్స్ డబ్బులు చెల్లించాలన్నారు. సమీక్షలో కో ఆప్షన్ మెంబర్ అల్లావుద్దిన్, సీఈఓ సూపరింటెండెంట్ ఆనంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య

ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన..

మొదటి పేజీ తరువాయి భాగం..

2026 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని,364 ఖాళీలు ఉన్నట్లు డి.ఈ.ఒ గోవిందరాజులు వివరాలు వెల్లడించారు. చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో కొరత ఉన్న సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దదగడ, పెద్ద మరూర్ లోని ప్రభుత్వ పాఠశాల, ఉన్నత పాఠశాల మొత్తం 4 పాఠశాలలకు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల్లో సైతం లేని విధంగా అన్ని వసతులు కల్పించాలని, వీటిని రెసిడెన్సియల్ పాఠశాల మాదిరిగా ప్రత్యేక బోధన అందించేందుకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని, ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు సైతం అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోని అన్ని పాఠశాలలకు బాల బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యంతో ఏర్పాటు కావాలని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేసి 15రోజుల తర్వాత ఎక్కడా మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. పాఠశాలలను ప్రతిరోజు పరిశుభ్రం చేయించే బాధ్యతను పంచాయతీ సెక్రటరీరి అప్పగించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పెద్ద సైజు చెత్తకుండి ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి హామీ ద్వారా పనులు చేయాలనుకుంటే ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు జారీ చేసి పనిదినాలు పెంచాలని ఆదేశించారు. లేబర్ కాంపోనెంట్ పెంచి మెటీరియల్ కపోనెంట్ అధికంగా మంజూరు అయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

పంచాయతీ రాజ్.. సీసీ రోడ్లు, బి.టి రోడ్లు మంజూరు అయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరును ఆదేశిం చారు. టెండర్ అయి సకాలంలో పూర్తి చేయని కంట్రాక్టర్లకు 60సి సెక్షన్ కింద నోటీసులు జారీ చేయాలని, ఇంకా టెండర్లు పిలువని వాటికివెంటనే టెండర్లు పిలిచిపనులు పూర్తి చేయించాలని ఆదేశిం చారు. పని పూర్తి చేసిన వాటికి వెంటనే మెజర్మెంట్ బుక్ పూర్తి చేసి ఎఫ్.టి.ఒ అప్లోడ్ చేయాలని సూచించారు.పాన్‌గల్ నుండి కదిరేపాడ్ బి.టి రోడ్డును త్వరగా రెన్యువల్ చేయాలని అదేవిధంగా తుముకుంట పి.ఆర్ రెడ్డు, జడ్పి జటప్రోల్ వయా గోపాలాపూర్ రోడ్డు ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరమైన కుటుంబాలకు ఉపాధిహామీ పథకం కింద మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు. కింది స్థాయి ఉద్యోగులకు వాట్సప్ ద్వారా తగిన సమాచారం ఇవ్వాలని అధికారులను సూచించారు.

విద్యుత్ శాఖ..విద్యుత్ శాఖ ద్వారా రైతులకకు ఇబ్బంది పెట్టే పని చేయవద్దని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు కఠినంగా తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎంతమంది రైతులు వ్యవసాయ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్నారు. వాటి పురోగతి ఎంటి అని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ ఎస్..ఈ లేకపోవడంతో విద్యుత్ సమస్యలపైన మూడు మండలాల నుండి వచ్చిన 24 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై పూర్తి స్థాయి నివేదికను వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచించారు. విద్యుత్ అధికారులు ప్రజల సమస్యలను వినడం లేదని పెడచెవిన పెడుతున్నారని వచ్చిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించారు. ప్రజలు తమ సమస్యలను ఏ శాఖకు సంబంధించిన ఫిర్యాదులను ఇచ్చిన అధికారులు వినాలని వాటిని పరిష్కరించేందుకు అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. పట్టించుకోకుంటే మాత్రం చర్యలు తప్పవని హెచ్చారించారు.

మిషన్ భగీరథ..మిషన్ భగీరథ నిర్వహణ లోపం వల్ల శుభ్రమైన నీరు రావడం లేదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించేది వాదని మంత్రి అన్నారు. గోపాల్ దీన్నె రిజర్వాయర్ నుండి వీపనగండ్ల, పాన్‌గల్, చిన్నంబావి మండలాలకు వచ్చే మిషన్ భగీరథ నీరు పచ్చగా వస్తున్నాయని, నిర్వాహణ లోపం ఎక్కడుందని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ప్రశ్నించారు. రేపటి నుండి జిల్లాలో పరిశుభ్రమైన నీరు రాకుంటే మాత్రం చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని హెచ్చారించారు.

వ్యవసాయం..జిల్లాలో విత్తనాలు, ఎరువుల నిల్వల పై వివరాలు అడిగితెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువులను కొరత లేదని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు రైతులు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదులు చేయాలని సూచించారు.

ఉద్యానశాఖ..2022 సంవత్సరంలో పాన్‌గల్ మండలంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ తెగిపోవడం వల్ల ఒక రైతుకు చెందిన 45 మామిడి చెట్లు వేళ్ళతో సహా కొట్టుకుపోయిందని ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఉద్యానవన శాఖ, ఇరిగేషన్ శాఖఅధికారులను నిలదీశారు.ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూసుకోవాలని, వెంటనే పంట నష్టం అంచనా వేసి పంపించాలని ఆదేశించారు.

ఇరిగేషన్ శాఖ..భీమ, కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని ప్రశ్నించారు 700 ఎకరాలకు అవార్డు పాస్ చేయాల్సి ఉందని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ సమాధనం ఇచ్చారు. భూసేకరణ కు సంబంధించి మొత్తం ఎంతమంది రైతులు, ఎన్ని ఎకరాలు వాటి సర్వే నెంబర్‌తో సహా అవార్డు పాస్ చేసేందుకు ఉన్న అడ్డంకులపై సమగ్ర నివేదిక వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. చిన్నంబావి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలు, చెల్లంపాడు గ్రామంలో 700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉన్న సమస్యల పూర్తి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల భూ సమస్యలు ఫిర్యాదులపై ఫిర్యాదు వారీగా రెవెన్యూఅధికారులతో సమీక్ష నిర్వహించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్. జిలల్లా అధికారులు, ఆర్డీఓ, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువు ఆక్రమణదారులపై చర్యలు

- ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్11 ప్రభాతవార్త: వర్షాకాలంలో ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా తగు చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. అంతకు ముందు పెద్ద చెరువు నుంచి విడుదల అయ్యి దిగువకు వెళ్లే నీటికోసం నిర్మాణం చేస్తున్న కెనాల్ పనులను మున్సిపల్ ఛైర్మన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయభాస్కర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ మున్సి